కోరుట్ల: త్రిశక్తీ ఆలయంలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు, సరోజన దంపతులు

మెట్‌పల్లి: గరుడసేన ఆధ్వర్యంలో అన్నదానం చేస్తున్న భవానీ దీక్షాపరులు, నిర్వాహకులు

కొనసాగుతున్న దేవీ శరన్నవరాత్రోత్సవాలు

- కోరుట్లలో పూజలు చేసిన ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు-సరోజన దంపతులు
- ప్రత్యేక పూజలందుకుంటున్న దుర్గామాత

సారంగపూర్: జీర్‌పూర్ మండలంలోని కండ్లపల్లిలో దుర్గాదేవికి పూజలు చేస్తున్న దీక్షాపరులు, భక్తులు

జగిత్యాల, అక్టోబర్ 22: జిల్లా కేంద్రంలోని శ్రీ దుర్గా దేవీ శరన్నవరాత్రోత్సవాల్లో భాగంగా ఎనిమిదో రోజైన ఆదివారం అమ్మవారు మహాగౌరీ దేవీ రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు. పట్టణంలోని శ్రీ భక్త మార్కండేయ ఆలయ ఆవరణలో ఏర్పాటు చేసిన శ్రీచక్ర సమేత గాయత్రీ దుర్గాదేవీకి ప్రత్యేక పూజలు చేశారు. సాయంత్రం అమ్మవారిని పూలంగి సేవలో అలంకరించగా భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి దర్శించుకున్నారు. కార్యక్రమంలో మహిళలు, భక్తులు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

కనక దుర్గ సేవా సమితి ఆధ్వర్యంలో అష్టలక్ష్మీ దేవాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన దుర్గామాత సిద్ధిధాత్రి మహా రాణి రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులకు అన్నప్రసాదం కల్పించారు. అనంతరం సప్త హారతులతో మండప ప్రాంగణం భక్తి కీర్తనలతో మార్మోగింది.

ధర్మపురి, అక్టోబర్ 22: ధర్మపురి లక్ష్మీనర్సింహ స్వామి వారి ఆలయంతోపాటు అనుబంధ ఆలయాల్లో ఆదివారం పండితులు మంత్రోచ్చారణలతో పూ జలు నిర్వహించారు. శ్రీరామలింగేశ్వరాలయంలో అమ్మవారు మహాగౌరీ రూపంలో దర్శనమిచ్చారు.

దేవీ నవరాత్రోత్సవాల్లో భాగంగా ఆదివారం శ్రీలక్ష్మీ నారసింహస్వామివారల ఉత్సవ మూర్తులను సింహ వాహనంపై ఉంచి పట్టణ వీధుల గుండా మేళతాళాలు మధ్య ఊరేగించారు. సాయంత్రం రామలింగేశ్వరాలయంలోని అమ్మవారికి హారతి, మంత్రిపుష్పం, తీర్థప్రసాద వితరణ చేశారు. కార్యక్రమంలో దేవస్థానం ఈవో సంకటాల శ్రీనివాస్, రెనొవేషన్ కమిటీ సభ్యులు ఇందారపు రామయ్య, ఇనగంటి రమ–వెంకటేశ్వరరావు, గందె పద్మ–శ్రీనివాస్, అక్కెనపల్లి సురేందర్, వీరవేని కొమురయ్య, చుక్క రవి, స్తంభంకాడి మహేశ్, గునిశెట్టి రవీందర్, వేముల నరేశ్, పల్లెర్ల సురేందర్, రాజమౌళి, సూపరింటెండెంట్ ద్యావళ్ల కిరణ్‌కుమార్, వేదపారాయణదారులు బొజ్జ రమేశ్‌శర్మ, ముత్యాల శర్మ, పాలెపు ప్రవీణ్‌శర్మ, ఉపప్రధానార్చకుడు నేరెళ్ల శ్రీనివాసాచార్యులు, ముఖ్య అర్చకులు నంబి శ్రీనివాసాచార్యులు, సీహెచ్ రమణయ్య, అర్చకులు ద్యావళ్ల విశ్వనాథశర్మ, బొజ్జ సంతోష్‌కుమార్, సంపత్‌కుమార్, రాజగోపాల్‌శర్మ తదితరులున్నారు..

నవదుర్గా సేవా సమతి ఆధ్వర్యంలో పట్టణంలోని న్యూటీటీడీ కల్యాణ మండపంలో అమ్మవారి నవరాత్రోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. అమ్మవారు మహాగౌరీ రూపంలో దర్శనమిచ్చారు. నవదుర్గా సేవాసమతి ఆధ్వర్యంలో పండితులు కాసర్ల వంశీ, జన్మంచి వంశీ, బాలకృష్ణ అమ్మవారికి పూజలు ఘనంగా నిర్వహించారు.

కథలాపూర్, అక్టోబర్ 22: మండలంలోని గ్రామాల్లో ఏర్పాటు చేసిన దుర్గాదేవీ మండపాల వద్ద ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. భూషణరావుపేటలో మార్క్‌ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపురెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. చింతకుంటలో దుర్గాదేవీ మండపం వద్ద యజ్ఞం నిర్వహించి, భక్తులకు అన్నదానం చేశారు. జడ్పీటీసీ నాగం భూమయ్య, ఎంపీటీసీల ఫోరం మండలాధ్యక్షుడు బొడ్డు బాలు, సర్పంచ్ భైర హేమలత, మల్లేశ్‌యాదవ్, దేవ్‌యాదవ్, ఉప సర్పంచ్ లోక నర్సారెడ్డి, పోకతోట రాజన్న, దండవేని ప్రతాప్, భైర లింగం పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమాల్లో నిర్వాహకులు, మహిళలు, భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

సారంగాపూర్, అక్టోబర్ 22: రేచపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన దుర్గాదేవీ మండపంలో చండీ హోమం నిర్వహించారు. సారంగాపూర్, లక్ష్మీదేవిపల్లి, పెంబట్ల, లచ్చక్కపేట, జీర్‌పూర్, తుంగూర్, నర్సింహులపల్లి, కండ్లపల్లి, మంగెళ తదితర గ్రామాల్లో భక్తులు దుర్గాదేవీని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. పెంబట్ల శ్రీ దుబ్బ రాజేశ్వర స్వామి ఆలయం, బీర్‌పూర్ శ్రీలక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో అర్చకులు అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. బీర్‌పూర్‌లో శ్రీ లక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో స్వామివారి పల్లకీ సేవ నిర్వహించారు. కార్యక్రమాల్లో ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, మండపాల నిర్వాహకులు, నాయకులు, దీక్షాపరులు, అర్చకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

కోరుట్ల, అక్టోబర్ 22: పట్టణంలోని శ్రీ వేంకటేశ్వర స్వామి, భక్త మార్కండేయ కోటి నవదుర్గా, అయ్యప్ప జ్ఞాన సరస్వతీ మాత, అష్టలక్ష్మీ, త్రిశక్తీ ఆలయాల్లో అమ్మవారికి ప్రత్యేక పూజలు, సామూహిక కుంకుమార్చన ఘనంగా నిర్వహించారు. ఈమేరకు శ్రీదేవీ, భూదేవీ సమేత శ్రీవేంకటేశ్వరుడు ఆంజనేయ వాహనంపై పురవీధుల్లో ఊరేగగా, మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికారు. కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు, సరోజన దంపతులు స్థానిక త్రి శక్తీ, భక్త మార్కండేయ కోటి నవదుర్గా ఆలయాల్లో పూజలు నిర్వహించి, భక్తులకు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే దంపతులను సత్కరించి స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆయన వెంట బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు అన్నం అనిల్, మున్సిపల్ ఉపాధ్యక్షుడు గడ్డమీది పవన్, బీఆర్ఎస్ నాయకులు, ఆయా మండపాల నిర్వాహకులు, అర్చకులు, భక్తులు, ఉన్నారు.

మేడిపల్లి, అక్టోబర్ 22: మేడిపల్లి, భీమారం మండలాల్లో శరన్నవరాత్రోత్సవాలు ఘనంగా నిర్వహించారు. కొండాపూర్ గ్రామంలోచండీ యాగం నిర్వహించారు. శ్రీ వేణుగోపాలస్వామి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని మన్నెగూడెం గ్రామంలో గరుడ వాహనంపై శ్రీ వేణుగోపాల స్వామివారిని ఊరేగించగా మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, కుల సంఘాల సభ్యులు, యూత్ సభ్యులు, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

మారుతీనగర్, అక్టోబర్ 22: పట్టణంలోని ఆయా కుల, యువజన సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గా మండపాల్లో ప్రత్యేక పూజలు చేస్తున్నారు. పట్టణంలోని త్రి శక్తీ ఆలయంలో కమిటీ అధ్యక్షుడు ద్యావనపల్లి రాజారాం ఆధ్వర్యంలో దాండియ కార్యక్రమం నిర్వహించగా గుజరాతీలు కుటుంబ సమేతంగా విచ్చేసి అర్ధరాత్రి వరకు దాండియా ఆడారు. టీచర్స్ కాలనీ, గరుడసేన దుర్గామాత మండపం వద్ద నిర్వాహకులు భక్తులకు అన్నదాన కార్యక్రమాలను చేపట్టారు. శ్రీ వాసవీ మాత ఆలయంలో ఆర్య వైశ్య సంఘ అధ్యక్షుడు మైలారపు రాంబాబు ఆధ్వర్యంలో సామూహిక కుంకుమార్చనలు చేపట్టారు. పలువురు ప్రజాప్రతినిధులు దుర్గామాతను దర్శించుకొని ప్రత్యేక పూజలు చేపట్టారు. ఆయా కార్యక్రమాల్లో దీక్షాపరులు శ్రీనివాస్, ఆనంద్, లక్ష్మీనారాయణ, రాజు, అన్నం నాగరాజు, అమరేందర్, గాజెంగి రాజ్‌కుమార్, బాలాజీ, నరేశ్, స్వామి, రమేశ్, నర్సయ్య, మహేశ్, ఆర్యవైశ్య, త్రిశక్తీ ఆలయ కమిటీ సభ్యులు, నిర్వాహకులు, ప్రజాప్రతినిధులు, భక్తులు, మహిళలు పాల్గొన్నారు.

మేడిపల్లి: మన్నెగూడెంలో గరుడ వాహనంపై ఊరేగుతున్న వేణుగోపాలస్వామివారు

జగిత్యాల : మహాగౌరీ రూపంలో అమ్మవారు

కుమ్రం భీం జయంతి వేడుకలు

సిరికొండలో కుమ్రంభీం జయంతి వేడుకల్లో పాల్గొన్న నాయకులు

కథలాపూర్, అక్టోబర్ 22: సిరికొండ గ్రామంలో గిరిజనోద్యమ నాయకుడు కుమ్రంభీం జయంతి వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఆదివాసీ నాయక్ పోడ్ సంఘం మండలాధ్యక్షుడు దివ్వి రాజు, బీఆర్ఎస్ నాయకులు దొప్పల జలేంధర్, ముంజ దశాగౌడ్, ఇప్పల దేవదాస్, పొన్నం శ్రీనివాస్, ఆదివాసీ సంఘం నాయకులు మంగి శేషాద్రి, చింటు, దినేశ్, శ్రీనివాస్, భూమేశ్ తదితరులు పాల్గొన్నారు.

సంజయ్ కల్వకుంట్ల గెలవాలని పూజలు

ఇబ్రహీంపట్నం : పూజలు చేస్తున్న ఎంపీపీ భీమేశ్వరి

ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 22: దేవీ శరన్నవరాత్రోత్సవాల్లో భాగంగా ఆదివారం గోదూర్‌లో ఏర్పాటు చేసిన దుర్గాదేవి మండపంలో ఎంపీపీ జాజాల భీమేశ్వరీ అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఒడిబియ్యం, ముక్కు పుడక, బొట్టుబిల్లను అమ్మవారికి సమర్పించారు. కోరుట్ల ఎమ్మెల్యేగా డాక్టర్ సంజయ్ కల్వకుంట్లను భారీ మెజార్టీతో గెలిపించాలని అమ్మవారిని వేడుకున్నట్లు ఆమె తెలిపారు. ఇక్కడ బీఆర్ఎస్ నాయకుడు జాజాల జగన్, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

సాయి పుణ్యతిథికి ఏర్పాట్లు పూర్తి

కోరుట్ల, అక్టోబర్ 22: పట్టణంలోని షిర్డీ సాయిబాబా భక్త సమాజం దేవాలయంలో మంగళవారం నిర్వహించే సాయిబాబా 105వ పుణ్యతిథి వేడుకలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు భక్త సమాజం అధ్యక్షుడు చిద్రాల భూమయ్య ఆదివారం తెలిపారు. ఈమేరకు భక్తులకు ఆలయ ప్రాంగణంలో అసౌకర్యం కలుగకుండా షామియానాలు, చలువ పందిళ్లు, మంచినీటి వసతి కల్పించామని తెలిపారు. భక్తుల కోసం బాబా పుణ్యతిథికి కావాల్సిన ప్రసాదాలను అందుబాటులో ఉంచుతామన్నారు. పట్టణ, పరిసర గ్రామాలు, వివిధ జిల్లాల నుంచి సుమారు లక్ష పైచిలుకు భక్తులు స్వామిని దర్శించుకోనున్నారని పేర్కొన్నారు. ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 3 వరకు ఆలయంలో ఉచిత అన్నదానం నిర్వహించనున్నట్లు వివరించారు.

అమ్మవారిని దర్శించుకున్న చల్మెడ

అమ్మవారికి పూజలు చేస్తున్న చల్మెడ లక్ష్మీనర్సింహారావు, నాయకులు

వేములవాడ టౌన్, అక్టోబర్ 22: దేవీశరన్నవరాత్రుల సందర్భంగా వేములవాడ రాజన్న ఆలయంలో కొలువుదీరిన అమ్మవారు ఆదివారం మహాగౌరి అలంకారంలో భక్తులకు దర్శనమివ్వగా, బీఆర్ఎస్ వేములవాడ అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావు దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారి ఆశీస్సులు నియోజకవర్గ ప్రజలందరిపై ఉండాలని, పాడిపంటలతో ప్రజలందరూ సంతోషంగా ఉండాలని అమ్మవారిని వేడుకున్నట్లు చల్మెడ తెలిపారు. ఆయన వెంట బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు పుల్కం రాజు, కౌన్సిలర్లు నిమ్మశెట్టి విజయ్, మారం కుమార్, కొండ కనకయ్య, ఇప్పపూల అజయ్, సిరిగిరి చందు, జోగిని శంకర్, నాయకులు గన్నమనేని రామారావు, తీగల వెంకటేశ్వర్‌రావు, ముద్రకోల వెంకన్న, తదితరులు ఉన్నారు.